## ః "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 05.03.2021 ః

**01.** పల్లవి :
బడి బడి తిరిగాడీ బాలకృష్ణుడు ।
ఎడయని జాణగదే ఈ బాలకృష్ణుడు ॥ ॥ బడి ॥

**02.** చరణం :
చొక్కుచు సోలుచు వచ్చి సుదతులు ఎత్తుకుంటే ।
పక్కన నవ్వులు నవ్వీ బాల కృష్ణుడు ।
ఇక్కువకూ చేయిచాచి ఏడనైన తొంగిచూచి ।
ఎక్కుడు గామిడి కద ఈ బాలకృష్ణుడు ॥ ॥ బడి ॥

**03.** చరణం :
చన్నులంటి సారె సారె చవిగా ముద్దులువెట్టి ।
పన్నీకదే మొహమెల్ల బాల కృష్ణుడు ।
సన్నలనే మొక్కు మొక్కి సమ్మతిపై ఎదదీసి ।
ఎన్నేసి నేర్చినాడే ఈ బాలకృష్ణుడు ॥ ॥ బడి ।

**04.** చరణం :
నిండుకాగిట నించి నేరుపులు పచరించీ ।
గుండు మాటలాడీ కదే బాలకృష్ణుడు ।
అండనే శ్రీ వేంకటాద్రి న్యాయమెరిగి తాకూడే ।
ఎండనీడ కన్నులతో ఈ బాలకృష్ణుడు ॥ ॥ బడి ॥

- - -